**Movie:** Bharya biddalu (1972) **Song:** Chal mohana ranga **Lyricist:** Atreya

**Singers:** Ghantasala **Music Director:** KV. Mahadevan

---

చల్ మోహనరంగా ఓ... చల్ చల్ మోహన రంగా ||2||

రెక్కలొచ్చి రివ్వురివ్వున ఎగిరిపోవాలి నా రాణి కౌగిట జివ్వుజివ్వున కరిగిపోవాలి కరువు తీరాలి

చల్ మోహనరంగా ఓ... చల్ చల్ మోహన రంగా ||2||

గడపలోనే నిలిచి నాకు ఎదురొస్తుంది ఆ కచ్చిబోతు కళ్లతోనే మింగేస్తుంది ||2||

ఉన్నవాణ్ణి ఉన్నట్టే ఒడిలో చేర్చి ఊపిరాడని ఊసులెన్నో చెబుతానంటుంది

చల్ మోహనరంగా ఓ... చల్ చల్ మోహన రంగా

పగలు ఇంకా తరగలేదని విసుగు పడుతుంది పొద్దుగుంకక ముందే దీపం వెలిగిస్తుంది ||2||

పడకటింటి పాలు తానే మరగ కాస్తుంది ఆ పాలలో తన వలపుపాలు కలిపేస్తుంది

చల్ మోహనరంగా ఓ... చల్ చల్ మోహన రంగా

తలుపు మూయకే గదిలోకొచ్చి బులిపిస్తుంది నా తపన చూసి చిలిపినవ్వు నవ్వుకుంటుంది ||2||

ఇంతసేపూ పడ్డ తొందర ఏమయ్యిందో చేయి పట్టుకుంటే చాలులెండని బెట్టు చేస్తుంది

చల్ మోహనరంగా ఓ... చల్ చల్ మోహన రంగా

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy